విప్లవ వీరుడు చెగువేరాను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే చెకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. చె 53వ వర్ధంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వామపక్ష పబ్లిషింగ్ సంస్థలు ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 'చె' పుస్తకాన్ని 20 భాషల్లో శుక్రవారం ప్రచురించాయి. ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు ఎస్ వెంకట్రావు అధ్యక్షతన ఆన్‌లైన్‌లో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. చె ఈ-బుక్‌ను అభ్యుదయ సినీ దర్శకులు సి ఉమామహేశ్వరరావు ఆన్‌లైన్‌లో ఆవిష్కరించారు. చె పుస్తకాన్ని ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు విడుదల చేసి డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం సూర్యారావుకు అందించారు. ఈ సందర్భంగా లెఫ్ట్‌వర్డ్ సంపాదకులు విజయ్‌ప్రసాద్ మాట్లాడుతూ చె పుస్తకాన్ని 20 భాషల్లో ప్రచురణ సంస్థలచే ప్రచురించబడడం అంతర్జాతీయ కృషికి నిదర్శనమని అభివర్ణించారు. ప్రపంచంలో గతంలో ఎన్నడూ ఈ విధంగా పుస్తకావిష్కరణ జరగలేదన్నారు. చెగువేరా బతికి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీ, తెలంగాణను సందర్శించే వారని గుర్తు చేశారు. ప్రజావైద్యం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి చె లో అధికంగా ఉండేదని వివరించారు. ఆకలి, విద్య, వైద్యాన్ని ప్రజలే తమ చేతుల్లోకి తీసుకుని, వాటిని సహకార రంగం ద్వారా నిర్వహించుకోవాలని సూచించే వారని గుర్తు చేశారు. సోషలిజం అంటే ఆర్థిక రంగాన్ని నిర్మించడం, ప్రజల జీవితాలను మెరుగుపర్చడమే కాదనీ, నూతన సమాజాన్ని, నూతన మానవులను సృష్టించడమని చెగువేరా ఆయన వ్యాసాల్లో పొందుపరిచారని అన్నారు. ఈ వ్యాసాలను ఈనాటి యువత చదివి స్ఫూర్తిపొందాలని సూచించారు. సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ)ను నిషేధించాలంటూ వారం రోజుల పాటు 'అంతర్జాతీయ సౌహార్ద్ర వారాన్ని' సోమవారం నుంచి నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు, ప్రజలపై సీఐఏ దాడులు చేస్తున్నదని అన్నారు. కేరళలో 1959లో వామపక్ష ప్రభుత్వాన్ని కూల్చడంలో సీఐఏ పాత్ర ఉన్నదని వివరించారు. అందుకే సీఐఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2021, ఫిబ్రవరి 21న రెడ్‌బుక్ డేను ఇదే తరహాలో మరో పుస్తకం తేవాలని సూచించారు.ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు చెగువేరా నిత్యస్ఫూర్తి అన్నారు. భావితరాల రక్తంలో చె అనే పదం ఉరకలెత్తుతుందని, ఉద్యమం పట్ల చె కు ఉన్న నమ్రత అటువంటిదని చెప్పారు. నేటి పరిస్థితుల్లో పోరాటాలు, విశాలమైన ఐక్యఉద్యమాలు నిర్మించాలని అన్నారు. "సోషలిజం కోసం నాటిన విత్తనాల్లాంటి వాళ్లం మేము..ఓ వసంత సుప్రభాతాన ప్రపంచవ్యాప్తంగా మొలకలెత్తుతాం"అంటూ జూలియస్ ఫ్యూజిక్ తన రక్తాశ్రువులు పుస్తకంలో రాసిన పదాలను ప్రజాశక్తి సంపాదకులు ఎంవీఎస్ శర్మ గుర్తుచేశారు. ఆ నమ్మకంతోనే జ్యూలియస్ ఫ్యూజిక్, చెగువేరాలు సోషలిజం కోసం తమ ప్రాణాలను అర్పించారని చెప్పారు. వారి స్ఫూర్తి సమాజంలో ఉంటుందని అన్నారు. సామ్రాజ్యవాదాన్ని దెబ్బతీసేది సోషలిజమేనని, ప్రపంచానికి సోషలిజమే ప్రత్యామ్నాయమని వివరించారు. ప్రజాశక్తి బుక్ హౌజ్ జనరల్ మేనేజర్ లక్ష్మయ్య ఆహ్వానం పలకగా, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌజ్ జనరల్ మేనేజర్ కె చంద్రమోహన్ వందన సమర్పణ చేశారు.

చె ఓ విప్లవస్ఫూర్తి : ఎస్ వీరయ్య



చెగువేరా ఓ విప్లవ స్ఫూర్తి అని నవతెలంగాణ సంపాదకులు వీరయ్య అన్నారు. యువతీ, యువకులకు ఆయన జీవితం ఆదర్శనమని చెప్పారు. సోషలిజానికి ఎదురుదెబ్బలు తగులుతున్న నేటి తరుణంలో సామ్రాజ్యవాదాన్ని ఎదురించేందుకు యువత చె ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమాజ మార్పుకోసం యువత నడుంబిగించాలని, తెగువను ప్రదర్శించాలని కోరారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దోపిడీ వ్యతిరేక పోరాటాలు, ప్రజా ఉద్యమాలు పెరిగేందుకు చె పుస్తకం దోహదపడుతుందని అన్నారు.

సీఐఏ దుర్మార్గాలను ప్రజలు గమనించాలి : సి ఉమామహేశ్వరరావు



ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలో సీఐఏ ప్రభావం ఎలా ఉందో నేటి రాజకీయ పరిస్థితులు వివరిస్తున్నాయని అభ్యుదయ సినీ దర్శకులు సి ఉమామహేశ్వరరావు అన్నారు. సీఐఏ దుర్మార్గపు చర్యలను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు గమనించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చెగువేరా కలలుగన్న సమాజాన్ని నేటి యువత నిర్మించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదాన్ని బద్దలుకొట్టే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని, వామపక్షాలు యువతను ఆ దిశగా తయారుచేయాలని సూచించారు.

ADROIT INFOTECH LIMITED
(CIN:L72300TG1990PLC011129)
REGISTERED OFFICE: Plot No.7A, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad -500034, Tel: +91-40-2355 2284/85/86 ,Fax : +91-40-2355 2283 , E-Mail: cs@adroitinfotech.com, website: www.adroitinfotech.com

ప్రకటన

సవరించినట్లుగా, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువబడే రెగ్యులేషన్ 29 అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 సెప్టెంబర్, 2020తో ముగిసిన త్రైమాసికం/అర్థ సం॥ కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు, రికార్డుపైకి తీసుకొనుటకు మరియు ఆమోదించుటకుగాను కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద శుక్రవారం, 16 అక్టోబర్ 2020న సా.5:00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడుతుంది.

ఈ సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.adroitinfotech.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజి యొక్క వెబ్‌సైట్ పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆదేశం మేరకు
for Adroit Infotech Limited
సం/-
శ్రద్ధ సోమని
కంపెనీ సెక్రటరీ & కాంప్లైన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09.10.2020

అనుబంధం IV
[చూడండి నిబంధన 8 (1)]
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసినవారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN: L65922DL2005PLC136029)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం. **HHLKUK00374894** లో తేది **18.02.2020** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **33,14,639/-** (ముప్పై మూడు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేది నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్నవారైన **భగవాన్ బాలా, రోజియా** లను కోరుతూ తేది **19.02.2020** నాడు డిమాండ్ నోటీసు జారీచేయడం జరిగింది.

ఋణం తీసుకున్నవారు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13 (4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేది **06.10.2020** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసినవారు దిగువ **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీచేస్తున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టిపెట్టవలసిందిగా రుణగ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

ప్రత్యేకించి ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేది **18.02.2020** నాటికి ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. **33,14,639/-** (ముప్పై మూడు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తి వివరాలు

బాచుపల్లి గ్రామం, ఖుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500090, తెలంగాణలో సర్వే నంబర్లు 7, 8, 11, 13 మరియు 14ల్లో గల ప్లాట్ నంబర్లు 108 సి మరియు 108 డిలోని 466.66 చ.గజాలు (ప్రతి ప్లాట్ 233.33 చ. గజాలు) లేదా 390.12 చ. మీటర్ల విస్తీర్ణంలో రితికా రెసిడెన్సీగా పిలవబడుతున్న భవనంలో కామన్ ఏరియా కారు పార్కింగ్‌తో సహా 40 చ. గజాలు (466.66 చ. గజాల్లో) విస్తీర్ణం గల అవిభక్త వాటాతో పాటు 1550 చ. అడుగుల (కామన్ ఏరియాతో సహా) బిల్ట్-అప్ ఏరియా గల నివాస ప్లాట్ నం. జి-3 (గ్రౌండ్ ఫ్లోర్‌లో). ప్లాట్ నం. జి-3 (గ్రౌండ్ ఫ్లోర్) యొక్క సరిహద్దులు ఇలా ఉన్నాయి:

ఉత్తరం : ఓపెన్ టు స్కై
దక్షిణం : ఓపెన్ పార్క్
తూర్పు : పొరుగువారి స్థలం
పశ్చిమం : కారిడార్

తేది: 06.10.2020
స్థలం: హైదరాబాద్
అధీకృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

'పల్లె ప్రగతి'కి రూ.308 కోట్లు విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పల్లెప్రగతిలో భాగంగా 308 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా ప్రజా పరిషత్‌ల బలోపేతమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 2020 నుంచి ఇప్పటి (అక్టోబర్)వరకు రూ.2155.50 కోట్లు పల్లె ప్రగతి కార్యక్రమానికి కేటాయించామని తెలిపారు. ప్రస్తుత నిధుల్లో రూ. 277.22 కోట్లు, మండల పరిషత్‌లకు రూ.20.52 కోట్లు, జిల్లా పరిషత్‌లకు రూ.10.26 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు.

లక్ష్మీ విలాస్ బ్యాంక్
రీజినల్ ఆఫీసు: నం.3-6-779/3, ఆదిత్య ట్రేడ్ సెంటర్, పాత మైలైపేట, హిమాయత్ నగర్, హైదరాబాద్-500038. ఫోన్: 040-23759273/226.

సాధారణ బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు ... మరియు శ్రీ తానాజీ బోరట్ ... **లక్ష్మీ విలాస్ బ్యాంక్, బంజారాహిల్స్ శాఖ, హైదరాబాద్** వారికి తాకట్టుపెట్టబడినవి ... **లక్ష్మీ విలాస్ బ్యాంక్, ఆర్ఓ, హైదరాబాద్** వారికి **01.07.2020**న ... **SARFAESI** చట్టం క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించారు ... **అధీకృత అధికారి, లక్ష్మీ విలాస్ బ్యాంక్, రీజినల్ ఆఫీస్, 3-6-779/3, ఆదిత్య ట్రేడ్ సెంటర్, పాత మైలైపేట, హైదరాబాద్-38, తెలంగాణ** ...

షెడ్యూల్ ఆస్తి: హిమాయత్ నగర్ పట్టణం ప్లాట్ నం.14, సర్వే నం.134లో ప్లాట్ నం.1 పై 245చ.గ.లు విస్తీర్ణంలో ఇ.నం.3-6-779/3 & 3-6-779/3/1, (పాత నం.3-6-779)గల ఆస్తి మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.2, పడమర: ... ఉత్తరం: ... దక్షిణం: రోడ్డు.

తేది: 09.10.2020
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
ది లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్

SURYALAKSHMI COTTON MILLS LIMITED
Registered Office: Surya Towers, 6th Floor, 105 S.P Road, Secunderabad - 500 003
Ph.: 040-27819856 / 27885200 email : slcmltd@suryalakshmi.com;
website : www.suryalakshmi.com; CIN - L17120TG1962PLC000923

సభ్యులకు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఇ-ఓటింగ్ సదుపాయం ద్వారా మాత్రమే ఏజియం యొక్క నోటీసులో ఇచ్చినట్లుగా, వ్యాపార సమీక్షకు విడియో కాన్ఫరెన్స్ (విసి)/ ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు (ఓఎవిఎం) ద్వారా శనివారం, అక్టోబర్ 31, 2020న (భా.కా.ప్ర) ఉ.10.30గం.లకు సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క సభ్యుల 57వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) నిర్వహించబడుతుంది.

సెబీ సర్క్యులర్ తేది మే 12, 2020 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ చేత జారీచేయబడిన సర్క్యులర్స్ తేది ఏప్రిల్ 8, 2020, ఏప్రిల్ 13, 2020 మరియు మే 5, 2020 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క నియమాలతో అనుసరించి విసి/ఓఎవిఎం ద్వారా మాత్రమే ఏజియం నిర్వహించబడుతుంది. ప్రాక్సీని నియమించుట కొరకు సదుపాయం ఏజియం వద్ద అందుబాటులో లేదు. ఎలక్ట్రానిక్‌గా ఏజియం లో హాజరగుటకు సూచనలు ఏజియం నోటీసులో ఇవ్వబడినవి.

వార్షిక రిపోర్టు 2019-20తోపాటు ఏజియం నోటీసును కంపెనీ లేదా సిడిఎస్ఎల్/ ఎన్ఎస్‌డిఎల్ (డిపాజిటరీస్)తో ఎవరి ఇమెయిల్ అడ్రసెస్ అయితే రిజిస్టరైనవో అట్టి సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపించబడినవి మరియు అవి కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suryalakshmi.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్ అనగా., www.bseindia.com, www.nseindia.com వద్ద మరియు కెఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్) ది రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ యొక్క వెబ్‌సైట్ www.kfintech.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

ఎవరైనా సభ్యుడు భౌతిక విధానంలో వాటాలు కలిగియున్నచో, వారి ఇమెయిల్ ఐడిని దాని క్రింద ఇవ్వబడిన దిగువ సూచనల ద్వారా కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suryalakshmi.com పై రిజిస్టర్‌చేసుకోవచ్చును మరియు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వాటాలు కలిగియున్న ఎవరైనా సభ్యుడు సదరు డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపిలు)తో ఇమెయిల్ అడ్రస్‌ను రిజిస్టర్/ అప్‌డేట్‌చేసుకోవచ్చును.

ఇ-ఏజియం నిర్వహణ కొరకు మరియు ఇ-ఓటింగ్ సదుపాయం కల్పించుట కొరకు అధీకృత ఏజెన్సీగా కెఫిన్ టెక్ సేవలను కంపెనీ నియోగిస్తుంది. సభ్యులు వారి ఓటును సోమవారం, అక్టోబర్ 26, 2020న (భా.కా.ప్ర) ఉ.9.00గం.ల నుండి శుక్రవారం, అక్టోబర్ 30, 2020న (భా.కా.ప్ర) సా.5.00గం.ల వరకు ఆన్‌లైన్ ద్వారా వారి ఓటును వేయవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ కాలవ్యవధి ముగిసిన తరువాత సదుపాయం డిసబుల్ట్‌చేయబడుతుంది. ఏజియంకు హాజరైన మరియు ఇప్పటికే వారి ఓటును వేయని అట్టి సభ్యులు ఏజియం కాలవ్యవధిలో ఇ-ఓటింగ్ సదుపాయంను పొందవచ్చును. ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేసిన సభ్యులు విసి/ఓఎవిఎం ద్వారా ఏజియంలో హాజరవచ్చును/ పాల్గొనవచ్చునుకూడా కాని వారు తిరిగి ఓటవేయుటకు అనుమతించబడరు.

కటాఫ్ తేది అనగా., శుక్రవారం, 23 అక్టోబర్, 2020నాటికి డిపాజిటరీస్‌తో నిర్వహించబడుచున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషల్ ఓనర్స్ రిజిస్టర్ (ఎలక్ట్రానిక్ షేర్‌హోల్డింగ్ విషయంలో) ఎవరి పేర్లైతే రికార్డుచేయబడినవో అట్టి సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం పొందుటకు అనుమతించబడుదురు.

భౌతిక రూపంలో వాటాలు కలిగియున్న లేదా ఎవరైతే కంపెనీ/ డిపాజిటరీస్‌తో వారి ఇమెయిల్ అడ్రస్ రిజిస్టర్‌కాని సభ్యులు లేదా కంపెనీ యొక్క వాటాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి మరియు కంపెనీచే ఎలక్ట్రానిక్‌గా నోటీసు పంపబడిన తరువాత కంపెనీ సభ్యుడుగా మారిన మరియు కటాఫ్ తేది అనగా., శుక్రవారం, అక్టోబర్ 23, 2020నాటికి వాటాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి einward.ris@kfintech.com కు ఫోలియో నం./డిపిఐడి మరియు క్లైంట్ ఐడి సమకూర్చుతూ అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని సందేహాలు/ సమస్యలను వద్ద ఇమెయిల్ ద్వారా కంపెనీ సెక్రటరీకి పంపవచ్చును లేదా సంప్రదించండి +91 40 6716 1606 లేదా కెఫిన్‌టెక్ యొక్క వెబ్‌సైట్ https://evoting.karvy.com వద్ద అందుబాటులోగల హెల్ప్ & ఎఫ్ఎక్యూస్ సెక్షన్‌ను దర్శించండి లేదా సంప్రదించండి టోల్ ఫ్రీ నం.(ఇండియా) 1800 4250 999.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 104 యొక్క రూల్ 10తో చదువబడే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 91 అనుసరించి ఇందుమూలంగా తదుపరి ప్రకటన ఇవ్వడమేమనగా, వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం శనివారం, అక్టోబర్ 24, 2020 నుండి శనివారం, 31 అక్టోబర్, 2020 వరకు (రెండు రోజులతో సహా) సభ్యుల రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క వాటా బదిలీ పుస్తకాలు ముగిసియుంటాయి.

సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్ తరఫున
సం/-
ఇ.వి.ఎస్.వి. శర్మ
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: అక్టోబర్ 9, 2020

ఆరు ప్రాంతాల్లో సింగరేణి సోలార్ ప్లాంట్లు

రెండుచోట్ల నీటిపై తేలియాడే ప్లాంట్లు

- ఒప్పంద సంస్థలతో భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఆరు ప్రాంతాల్లో 80.5 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్‌ప్లాంట్ల నిర్మాణానికి అంగీకారం లభించింది. వాటితోపాటే రెండు చోట్ల నీటిపై తేలియాడే సోలార్‌ప్లాంట్లను కూడా నిర్మించనున్నారు. వీటి నిర్మాణ టెండర్లు దక్కించుకున్న అదానీ, నోవస్‌గ్రీన్ టెక్నాలజీస్ సంస్థలతో సింగరేణి అధికారులు శుక్రవారం భేటీ అయ్యారు. ఏడాదిలోపు ఈ ప్లాంట్లను పూర్తిచేయాలని నిర్ణయించారు. సింగరేణి కాలరీస్ డైరెక్టర్ డి సత్యనారాయణరావు అధ్వర్యంలో జరిగిన సమావేశానికి జనరల్ మేనేజర్లు కెవి రమణమూర్తి (పర్చేజ్), ప్రసాదరావు(సోలార్), కె.సూర్యనారాయణ (ఆర్‌జి-3), లక్ష్మీనారాయణ (శ్రీరాంపూర్), కె కొండయ్య (బెల్లంపల్లి), మురళీధరన్ (కన్సల్టెంట్), రామగుండం ఏరియా ఇంజినీర్ (ఆర్‌జి-3) సిహెచ్ ప్రభాకర్(ఎస్ఇ), చక్రధరరావు(ఎస్ఇ)తో పాటు అదానీ కంపెనీ ప్రతినిధులు ప్రశాంత్‌మాథూర్, మనోజ్‌కుమార్ రౌత్, పంకజ్ శ్రీవాత్సవ, నోవస్ గ్రీన్ ప్రతినిధులు ఆదిత్య, పి ప్రవీణ్, ప్రణీత్ లు పాల్గొన్నారు.

మొత్తం 80.5 మెగావాట్లలో 33.5 మెగావాట్ల ప్లాంట్లను నేలపై నిర్మిస్తారు. కొత్తగూడెం గరిమెళ్లపాడులో 22.5 మెగావాట్ల ప్లాంటు, శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని చెన్నూరు గనుల వద్ద 11 మెగావాట్ల ప్లాంటు నిర్మిస్తారు. ఈ కాంట్రాక్టును అదానీ కంపెనీ దక్కించుకుంది. మూతపడిన ఓపెన్ కాస్ట్ గనుల ఓబీ డంపుల పైభాగాన రెండు చోట్ల 32 మెగావాట్ల సామర్థ్యం గల రెండు సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రిజర్వాయర్ నీళ్లపై 10 మెగావాట్ల సోలార్ ప్లాంటు, బెల్లంపల్లి ఏరియాలో మూతపడిన డోర్లీ ఓసి-1 క్వారీ నీళ్లపై 5 మెగావాట్ల ప్లాంట్లు నిర్మిస్తారు. ఈ కాంట్రాక్టును నోవస్ గ్రీన్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. ప్రస్తుత ప్లాంట్లలో దేశీయంగా తయారైన సోలార్ వోల్టాయిస్ ప్లేట్లను వాడాలని నిర్ణయించారు. దీనివల్ల సింగరేణి సంస్థకు ఒక మెగావాటుకు రూ.68 లక్షలు చొప్పున దాదాపు రూ.50 కోట్ల సబ్సిడీని కేంద్రప్రభుత్వం అందచేస్తుందని అధికారులు తెలిపారు.

TERA SOFTWARE LIMITED
TERA SOFT
Regd. Office: #8-2-293/82/A/1107, Plot No 1107, Road No 55, Jubilee Hills, Hyderabad-33.
CIN: L72200TG1994PLC018391, Website: www.terasoftware.com, Tel: 040 2354 7447

NOTICE OF 26th ANNUAL GENERAL MEETING

Notice is hereby given that the 26th Annual General Meeting (AGM) of the members of the Company will be held on Saturday, 31st October, 2020 at 11.00 A.M. (IST) through Video Conferencing to transact the business stated in the Notice of AGM. In compliance with General Circular Nos. 14/2020, 17/2020 and 20/2020 issued by the Ministry of Corporate Affairs and Circular No. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 issued by Securities and Exchange Board of India (be called as "Circulars"), AGM is being held through Video Conferring mode.

Shareholders will be provided with a facility to attend the AGM through Video Conferencing by CDSL e-voting system. Shareholders may access the same at **www.evotingindia.com** under shareholders/members login by using the remote e-voting credentials. The link for VC will be available in shareholders login where the EVSN of the company will be displayed.

Pursuant to Section 91 of the Companies Act, 2013 and Regulation 42 of the SEBI (LODR) Regulations, 2015, the Register of Members and Share Transfer Books of the company will remain closed from 24th October, 2020 to 30th October, 2020 (both days inclusive) for the purpose of AGM.

In compliance with the Circulars, electronic copies of the Notice of AGM and Annual Reports for the FY 2019-20 have been sent to the shareholders whose email ids are registered with the Company/Depository Participants. These documents are also available on the website of the Company **www.terasoftware.com** and on the websites of BSE **www.bseindia.com** and NSE **www.nseindia.com.** The company has completed dispatch of notice and annual report to all members on October 9, 2020.

In terms of and in compliance with the provisions of Section 108 of the Companies Act, 2013, read with rule 20 of the Companies (Management & Administration) Amendment Rules, 2015 and Regulation 44 of the SEBI (LODR) Regulations, 2015, the company has engaged the services of Central Depository Services (India) Ltd. "CDSL" to provide the e-voting facility to the shareholders of the Company. Members are further informed that:

i. Members holding shares either in physical form or dematerialized form as on the cut-off date 23rd October, 2020; may cast their votes electronically on the business set out in the notice through electronic voting system of CDSL.
ii. The remote e-voting shall commence on 28th October, 2020 at 9:00 am and shall end on 30th October, 2020 at 5:00 pm. Votes, once casted shall not be allowed to change.
iii. Any person acquired shares after sending of Annual Reports and holding shares on the cut- off date may obtain the login ID and Password by sending an email to the Company at **companysecretary@terasoftware.in** or use the existing user ID and password, if already registered with CDSL.
iv. The facility of evoting shall also be made available during the AGM and those members present in the AGM through VC facility, who have not casted their votes through remote evoting, are eligible to vote. The members already voted through remote evoting may join the AGM through VC but shall not be allowed to vote again.
v. The manner of registration and evoting is provided in the notice for both physical and demat shareholders.
vi. Members who have not registered their email ids with respective depository participants and members holding physical shares are requested to update their Email Ids with Company's RTA- Kfin Technologies Pvt. Ltd. **einward.ris@kfintech.com** or to the company at **companysecretary@terasoftware.in**
vii. In case of any query or issues pertaining to e-voting, please refer Help & F.A.Q's section available at **www.evotingindia.com** or write an email to **helpdesk.evoting @cdslindia.com** or contact Mr. Nitin Kunder (022- 23058738) or Mr. Mehboob Lakhani (022-23058543) or Mr. Rakesh Dalvi (022-23058542).

Yours truly,
for TERA SOFTWARE LIMITED
Sd/-
(T. Gopichand)
Vice Chairman & Managing Director
DIN: 00107886

Place: Hyderabad
Date: 09.10.2020

సీవరేజీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, సీవరేజీ బోర్డు(హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ)లో తొలగించబడిన 650 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని కార్మిక సంక్షేమ శాఖ భవన్ ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీవరేజ కార్మికులు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల్లో చేరి ఏడు నెలలు గడవకముందే తొలగించడం అన్యాయమన్నారు. ఓవైపు తమను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళనలు చేస్తుంటే ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. తొలగించబడిన కార్మికుల నుంచి పీఎఫ్ కట్ చేస్తూ వారి ఖాతాల్లో జమచేయకపోవడం దారుణమన్నారు. తొలగింపులపై కార్మికులు ప్రశ్నిస్తే వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. కార్మిక చట్టాల ప్రకారం వారికి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి, కార్మికులు దయాకర్, ప్రశాంత్ హుస్సేన్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

12న గొర్రెలతో జాతీయరహదారుల దిగ్బంధం
జీఎంపీఎస్ పిలుపు

గొల్లకురుమలకు రెండవ విడత గొర్రెల పంపిణీ సాధన కోసం ఈ నెల 12న గొర్రెలతో రోడ్లను దిగ్బంధం చేయాలని జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. ఉదయం 11 నుంచి 12 వరకు గంటపాటు జాతీయరహదారులను దిగ్బంధనం చేయాలని నిర్వహించాలని కోరారు. శుక్రవారం ఇదే అంశంపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల జంగయ్య అధ్యక్షతన ఆన్‌లైన్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఇప్పటికే అనేక రూపాల్లో ఉద్యమిస్తున్నా...ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం లేదన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కిల్లె గోపాల్, సలహాదారు కాసాని ఐలయ్య, రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వర్లు, బొల్లం అశోక్, దయాల నర్సింహా, కాడబోయిన లింగయ్య, వీరబోయిన రవి, పరికి మధుకర్, మల్లేష్, కొమురయ్య, ఎం శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఔటర్‌పై ఘోర ప్రమాదం

- అక్కడికక్కడే ఇద్దరు మృతి

నవతెలంగాణ-గండిపేట్



తెల్లవారుజామున ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొని ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మరో ఆరుగురికి స్వల్పగాయాలయ్యాయి. వారిని నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. నార్సింగి ఎస్ఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన ప్రదీప్‌చంద్ర (26), విశ్వనాథ్ (24), సంపత్ ముగ్గురూ స్నేహితులు. వీరు గురువారం రాత్రి 10 గంటలకు సూర్యాపేటలో మద్యం కొనుగోలు చేసి నగరంలోని ప్రదీప్‌చంద్ర రూమ్‌కు వెళ్లి మద్యం తాగారు. అక్కడి నుంచి నాగార్జునసాగర్ చూడటానికి వెళ్దామని ముగ్గురు కలిసి కారులో బయలుదేరారు. ఔటర్ రింగ్‌రోడ్డు ఎక్కి, చాలా దూరం వెళ్లారు. మద్యం సేవించడంతో ఎక్కువ దూరం వెళ్లలేక తిరిగి వాహనాన్ని వెనక్కు తిప్పుకుని రాంగ్‌రూట్‌లో బయలుదేరారు. అదే సమయంలో ఎయిర్‌పోర్టు నుంచి ఉదయం 3.30 సమయంలో వస్తున్న కారును, బలంగా ఢీకొట్టారు. దాంతో కారులోనున్న ప్రదీప్‌చంద్ర, విశ్వనాథ్ అక్కడికక్కడే మృతి చెందగా సంపత్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఎయిర్‌పోర్టు నుంచి వస్తున్న కారులో ఉన్న అందరికి గాయాలయ్యాయి. మద్యం మత్తులో కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 99.64 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 824 మంది ఓటర్లకుగాను 821 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నెల 12వ తేదీన కౌంటింగ్, ఫలితాలు వెల్లడి కానున్నాయి. అయితే, స్థానిక సంస్థల్లో టీఆర్ఎస్ పార్టీ బలంగా ఉండటంతో ఆ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ కవిత గెలుపుపై ధీమాగా ఉన్నారు. అయితే, టీఆర్ఎస్ వారు ఎన్నికల్ కోడ్‌ను తుంగలో తొక్కారని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికగా ఓటర్లకు నగదు పంచారని ఆరోపించారు. పోలీసులు సైతం అధికార పార్టీ కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ బ్యాలెట్ పద్ధతిలో ఉదయం 9గంటల నుంచి మొదలయింది. అధికార పార్టీతోపాటు విపక్షపార్టీల ఓటర్లు క్యాంపు నుంచి ఓటింగ్‌లో పాల్గొనేందుకు నేరుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నానికి పుంజుకుంది. కామారెడ్డిలో ఉదయం పది గంటల వరకు 3.52 శాతం ఓటింగ్ నమోదుకాగా.. 12 గంటలకు 56.60 శాతం నమోదయ్యింది. మధ్యాహ్నం రెండు గంటలకు చాలా కేంద్రాల్లో వంద శాతం ఓటింగ్ నమోదయింది. చివరి గంట సమయంలో కోవిడ్ పాజిటివ్‌గా తేలిన ఓటర్లు పీపీఈ కిట్లు ధరించి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటర్లు తమ అంతరాత్మ ప్రబోధానుసారం ఓట్లు వేస్తున్నారని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీల ఓట్లు కలిపి లెక్కించినా డిపాజిట్ కూడా రాబోదని చెప్పారు. ఈ ఎన్నికల బరిలో టీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ పార్టీ నుంచి సుభాష్‌రెడ్డి, బీజేపీ నుంచి లక్ష్మీనారాయణ ఉన్నారు. ఎక్స్‌అఫీషియో సభ్యులు, ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

దుబ్బాకలో మొదలైన నామినేషన్ ప్రక్రియ

దుబ్బాక అసెంబ్లీ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. మొదటిరోజు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఐదుగురు నామినేషన్ వేశారు. వీరిలో ఒక్కరు కూడా స్థానికులు లేకపోవడం గమనార్హం. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన విద్యార్థి బుర్ర రవితేజ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. కాగా, పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ దుబ్బాక రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్వో చెన్నయ్యతో నామినేషన్ ప్రక్రియ గురించి చర్చించారు. బందోబస్తు ఏర్పాట్ల గురించి నోడల్ అధికారి బాలాజీని అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పోలీస్ అధికారులు కొవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

GRIHASHAKTI
Fullerton India Home Finance Co. Ltd.

ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: అంతస్తులు 5&6, బి- వింగ్, సుప్రీమ్ బిజి పార్కు, సుప్రీమ్ సిటీ, పోవాయి, ముంబయి 400 076
రిజిస్టర్డు ఆఫీసు: మేగ్ టవర్స్, అంతస్తు 3, పాత నం.307, కొత్త నం.165, పూనమల్లి హై రోడ్, మదురవోయల్, చెన్నై-600095
బ్రాంచ్ ఆఫీసు: ఫుల్లెర్టన్ ఇండియా హెరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 4వ అంతస్తు, బ్రిజ్ తరంగ్ బిల్డింగ్, బేగంపేట్, హైదరాబాద్-500016

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి(ల) అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి/చార్జ్‌చేయబడినవి, ఏవైతే వాటిని ఫుల్లెర్టన్ ఇండియా హెరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి మరియు ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు(ల) నుండి ఫుల్లెర్టన్ ఇండియా హెరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయి గా రియలైజేషన్ తేది నాటికి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర వ్యయాలతోపాటు ఇందు దిగువ పేర్కొన్న బకాయిలను రికవరీచేయుట కొరకు, ఇందు దిగువ పేర్కొన్న తేదీన "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. రిజర్వు ధర, ధరావత్తు (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్ చెల్లించుటకు చివరి తేది కూడా ఇందు దిగువ పేర్కొనబడినవి:

1. ఇ-వేలం తేది& సమయం: **27.10.2020 ఉ.11:00గం.ల నుండి మ.01:00గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)**
2. పాల్గొనుటలో అభ్యర్థన లేఖ/ కెవైసి పత్రాలు/ ధరావత్తు రుజువు దాఖలుచేయుట కొరకు తేది& సమయం: **26.10.2020**

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ రుణ ఖాతా నం.	డిమాండ్ నోటీసు తేది& మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, ధరావత్తు, పెంపుదల విలువ (రూ)
1	మహ్మద్ సమీయుద్దీన్ ఖాన్, షెహనాజ్ అఫ్రోజ్ మరియు ఎవి గ్రూప్ ఆఫ్ టెక్సెటైల్స్. రుణ ఖాతా నం.606107210279993	15.10.2019 Rs. 77,23,275.41	మూజంపుర, న్యూ మల్లేపల్లి, హనుమాన్ బౌలి, విజయ్ నగర్ కాలనీగా తెలిసిన, హైదరాబాద్, టి.ఎస్ వద్దగల ప్లాట్ నం.11 పై ఎంసిహెచ్ నం.10-2-317/ఏ/22గల ఆవరణలో 333.33చ.గ.లు లేదా 279.72చ.మీ.లకు సమానమైన పూర్తి స్థల విస్తీర్ణంయందుగాను సరాసరి విడదీయలేని స్థలభాగం అనగా.,41.67 + 41.67 = 83.34చ.గ.లుతోపాటు స్టిల్ట్ ఫ్లోర్‌లో 2500చ.అ. (ఉమ్మడి ఏరియాతోసహా) మరియు 100చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా యొక్క పూర్తి నిర్మాణ ఏరియా 1250చ.అ.ల విస్తీర్ణంలో "నూరిస్ ఎంక్లేవ్"గా పేరుగల భవనము యొక్క మొదటి అంతస్తు పై ఫ్లాట్ నం.లు 101 మరియు 102 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లు, కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై మరియు రోడ్ వైపు.	Rs. 56,00,000/- Rs. 5,60,000/- Rs.50,000/-

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఫుల్లెర్టన్ ఇండియా హెరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా., www.grihashakti.com (క్లిక్ లింక్స్-ఇ-యాక్షన్ లో)లో ఇవ్వబడిన లింకును పరిశీలించవచ్చును.

ఆసక్తిగల బిడ్డరుదారులు శ్రీ నరేందర్ దామ ను మొబైల్ నం.9177003387 పై సంప్రదించవచ్చును (ఇమెయిల్ ఐడి:Narender.dama@fullertonindia.com)

తేది: 08.10.2020
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి,
ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున